# <u>పత్రికా ప్రకటన</u>

**తేది.18.07.2017.**

## <u>నగర పోలీస్ శాఖ ఆధ్వర్యంలో "ఆపరేషన్ ముస్కాన్"</u>

అనాథ బాలలు, అనాథ బాలకార్మిక వ్యవస్థ ప్రపంచంలో అనేక దేశాల్లో కనిపించే సామాజిక మరియు శాంతి భద్రతల సమస్య. తల్లిదండ్రుల నిరాధరణకు, నిర్లక్ష్యానికి గురైన వారు అలాగే ఊహ తెలియని వయస్సులో తప్పిపోయిన బాలబాలికలు సరైన పర్యవేక్షణ లేకపోవడం కారణంగా చెడునడతకు త్వరగా ఆకర్షించబడి నేరస్థులుగా, సంఘ వ్యతిరేక శక్తులుగా మారడం, దోపిడీకి గురికావడం, మత్తు పానియాలు, పదార్ధాలకు అలవాటుపడి అనారోగ్యంతో చిన్న వయస్సులోనే మృత్యువాత పడుతున్న ఆందోళనకర సంఘటనలు అనేకం ఉన్నాయి.

ఈ నేపథ్యంలో భారత ప్రభుత్వం చేపట్టిన "ఆపరేషన్ ముస్కాన్"లో భాగంగా అనాధ వీధి బాలలు మరియు కార్మికులను గుర్తించడం తద్వారా తల్లి దండ్రుల పర్యవేక్షణ లేక నిర్లక్ష్యానికి గురైన లేదా నగరంలో మరియు ఇతర ప్రాంతాల నుండి ఇక్కడికి చేరుకున్న బాలలను వారి తల్లిదండ్రులకు మరియు తల్లి దండ్రులు లేని బాలలను ప్రభుత్వ ఆర్గనైజేషన్‌లకు అప్పగించే కార్యక్రమం నగర పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్ ఐపిఎస్ గారి ఆధ్వర్యంలో నిర్వహిండం జరిగింది.

ది.18.7.17న పోలీస్ కమీషనర్ కార్యాలయంలో జరిగిన ఈ "ఆపరేషన్ ముస్కాన్"లో కార్యక్రమంలో నగర పోలీస్ కమీషనర్ గారు మాట్లాడుతూ.... తల్లి దండ్రులు కుటుంబ సభ్యులు ఉండి కూడా నిరాధరణకు, నిర్లక్ష్యానికి గురై నగరానికి చేరుకున్న బాలబాలికలు, ఊహ తెలియని వయస్సులో తప్పిపోయిన పిల్లలు, అలాగే అనాధ బాలబాలికలు మొత్తం సుమారు 151 మందిని 79 బృందాలను ఏర్పాటు చేయడం ద్వారా రైల్వేస్టేషన్, పండిట్‌నెహ్రూ బస్‌స్టాండ్, మార్కెట్లు మరియు రద్దీ కూడళ్ళు, వాణిజ్య సముదాయాల వద్ద గుర్తించడం జరిగిందన్నారు. వీరిలో 138 మంది బాలురు, 13 మంది బాలికలు ఉన్నారు. వీరిలో 99 మంది ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన వారు కాగా ఇందులో 66 మంది విజయవాడ నగరానికి చెందిన వారు. మరియు ఇతర రాష్ట్రాలకు చెందిన వారు 52 మంది ఉన్నారని ఆయన పేర్కొన్నారు. గుర్తించిన అనాధ బాల బాలికలను చైల్డ్ & ఉమెన్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్‌లకు అప్పగించడం జరుగుతందన్నారు. అలాగే తల్లి దండ్రులు, కుటుంబ సభ్యులు ఉండి కూడా ఇళ్ళ నుండి బయటకు వచ్చిన వారిని పూర్తి వివరాలు సేకరించడం ద్వారా వారి తల్లి దండ్రులు లేదా బాధ్యత గల కుటుంబ సభ్యుల చెంతకు చేర్చడంతో పాటు నిర్లక్ష్యంగా వ్యవహరించి పిల్లలను రోడ్లపై వదలకూడదని వారి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్‌లు నిర్వహిస్తామన్నారు. ఒక్క పోలీస్ శాఖతో కాకుండా చైల్డ్ కౌన్సిలర్‌లు, సైకాలజిస్ట్‌లు ఇతర స్వచ్ఛంద సంస్థలు ఇందులో భాగస్వాములుగా ముందుకు వస్తే త్వరితగతిన మార్పు వస్తుందన్నారు. ఇది ప్రారంభమేనని అనాధ బాలల సంక్షేమం, వారి సంరక్షణ కోసం నగర పోలీస్ శాఖ ఎప్పటి నుండో **"బాల మిత్ర"** ద్వారా అనేక కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని, ఇందులో భాగంగానే ఈ ప్రక్రియను కూడా కొనసాగిస్తామన్నారు. ఈ సందర్భంగా బాలబాలికలను నగర పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్ ఐపిఎస్ గారు స్వయంగా పలకరించి వారి వివరాలు తెలుసుకున్నారు.

కార్యక్రమంలో జాయింట్ పోలీస్ కమీషనర్ జాయింట్ పోలీస్ కమీషనర్ శ్రీ బి.రమణకుమార్ ఐపిఎస్, అడ్మిన్ డిసిపి శ్రీ బ్రహ్మారెడ్డి, లా&ఆర్డర్ 1 డిసిపి డా॥శ్రీ గజరావు భూపాల్ ఐపిఎస్, చైల్డ్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ అధికారులు, బాలల సంరక్షణకు సంబంధించిన స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

-- xx --